విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 08 జూన్ 2025 8 పేజీలు

సీఎం చంద్రబాబును కలిసిన నెట్టెం రఘురామ్

విశాలాంధ్ర–విజయవాడ: కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్ సీఎం చంద్రబాబునాయుడును మర్యాద పూర్యకంగా కలిశారు. కేడీసీసీ ఛైర్మన్‌గా అధికార బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా శనివారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి అవకాశ కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు పురోగతికి తనవంతు కృషి చేయాలని సూచించినట్లు నెట్టెం రఘురామ్ తెలిపారు.

ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను

వ్యతిరేకించండి

మహాసభలకు సంసిద్ధులవుతున్న శ్రేణులు : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర–నరసరావుపేట: భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్ళు పూర్తి చేసుకున్న సంవత్సరంలో పార్టీ మహాసభలు జరుపుకోబోతుండటం ప్రాధాన్యతను సంతరించుకుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు అన్నారు. నరసరావుపేట సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన సీపీఐ పట్టణ, నియోజకవర్గ మహాసభలలో పాల్గొని -మిగతా 2 లో ...

నృసింహుని దేవస్థానంలో అపచారం

- ధ్వజస్తంభం వద్ద చీపుర్లు, చెత్త-మండిపడుతున్న భక్తులు
- నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవని ఈఓ హెచ్చరిక

విశాలాంధ్ర–మంగళగిరి : దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి -మిగతా 2 లో ...

గోల్డెన్ ఐ పేరుతో తరగతులు

- ఫీజులు కట్టించుకుని బోర్డు తిప్పేసిన ఫిడ్జీ కళాశాల
- విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ ఆందోళన

విశాలాంధ్ర–విజయవాడ: నగరంలోని బెంజిసర్కిల్ వద్ద గోల్డెన్ ఐ పేరుతో అక్రమంగా తరగతులు నిర్వహించు చున్నది. ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు తూట్లు పొడుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న ఈ సంస్థపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య నాయకులు శనివారం ఆ సంస్థ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పటమట సబ్ ఇన్స్పెక్టర్ అక్కడకు వచ్చి విద్యాశాఖ నుండి ఎలాంటి గుర్తింపు, అనుమతి లేకుండా ఏవిధంగా నిర్వహిస్తున్నారని నిలదీశారు. తరగతులు నిర్వహణ తక్షణమే -మిగతా 2 లో ...

ఎస్‌జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

నేడు డీఈఓ కార్యాలయం ముట్టడి

విశాలాంధ్ర–గుంటూరు సిటీ: ఎస్‌జీటీ లకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చి వెబ్ ఆప్షన్ పెట్టుకోవాలని విద్యాశాఖాధికారుల నిరంకుశ విధానాలు కు వ్యతిరేకంగా ఆదివారం డీఈఓ కార్యా లయం ముట్టడిస్తామని, ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐక్య వేదిక గుంటూరు జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకుడు కె.బసవలింగారావు అన్నారు. ఎంఈవోలు ఉపాధ్యాయు లకు ఫోన్ చేసి బలవంతంగా వెబ్ ఆప్షన్స్ పెట్టుకోమని వత్తిడి చేయడాన్నీ నిరసిస్తూ గుంటూరు ఎంఆర్‌సీ వద్ద ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకత్వం, విద్యాశాఖాధికారుల మధ్య జరిగిన చర్చలు సందర్భంగా -మిగతా 2 లో ...

ఉల్లాసభరితంగా 'సీ కయాకింగ్'

- సముద్ర అలలపై పోటీపడుతున్న క్రీడాకారులు
- పోటీలను ఆసక్తిగా వీక్షిస్తున్న పర్యాటకులు
- తొలిసారిగా జాతీయ స్థాయి కయాకింగ్ పోటీలు
- మంగినపూడి బీచ్ వేదికగా సాగుతున్న పోటీలు
- పోటీలపై ఆసక్తి చూపుతున్న చిన్నారులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మసులా బీచ్ ఫెస్ట్‌లో భాగంగా నిర్వహిస్తున్న కెనాయింగ్ అండ్ కయాకింగ్ సముద్ర అలల మధ్య ఎంతో ఉల్లాసభరితంగా జరుగుతుంది. పోటీలను తిలకించేందుకు వీక్షకులు భారీ సంఖ్యలో కుటుంబ సభ్యులతో సముద్ర తీరానికి చేరుకుని ఆనందిస్తున్నారు. మొదటిసారి -మిగతా 2 లో ...

ముస్లింలు బక్రీద్ యొక్క పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. ముస్లింలందరూ మసీదుకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు ఖురాన్ సందేశాన్ని తెలియజేస్తూ, బక్రీద్ విశిష్టతను వివరించారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

నృసింహుని దేవస్థానంలో అపచారం

ఆలయంలో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. శనివారం దిగువ సన్నిధి లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానంలోని ధ్వజస్తంభం వద్ద చీపుర్లు, చెత్త దర్శనం ఇచ్చాయి. దీనిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానంలో అందునా ధ్వజస్తంభం వద్ద చీపుర్లు ఉంచడం, చెత్తను తీయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆలయంలో పని చేసే సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం భక్తుల్లో తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

చర్యలు తీసుకుంటాం : ఈఓ

కాగా ఇదే విషయాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి కోగంటి సునీల్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. ధ్వజస్తంభం వద్ద చీపుర్లు పెట్టి ఆదమరచి ప్రక్కకు వెళ్లినట్లు సిబ్బంది తెలిపారని అన్నారు. ఇది అపచారం అని అన్నారు. బాధ్యులైన సిబ్బందికి ఆదివారం షోకాజు నోటీసు ఇచ్చి సీరియస్‌గా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

గోల్డెన్ ఐ పేరుతో తరగతులు

నిలిపివేయాలని ఆదేశించారు. విద్యార్థి సమాఖ్య నాయకులు జెండాలు పట్టుకుని యాజమాన్యానికి వ్యతిరేకంగా అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్న గోల్డెన్ ఐ కళాశాలను వెంటనే సీట్ చేయాలి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయికుమార్ మాట్లాడుతూ గోల్డెన్ ఐ పేరుతో అక్రమంగా, వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కళాశాలకు ఎటువంటి అనుమతులు లేవని, ఇంటర్మీడియట్ బోర్డ్ సూచించిన నియమకాల్లో ఒక్కటి కూడా లేని పరిస్థితి అని ఇలాంటి కళాశాలలు విజయవాడలో కోచింగ్ సెంటర్ పేర్లతో లక్షల రూపాయలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల దగ్గర నుంచి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలోనే లబ్బీపేట పీవీపీ మాల్ పక్కన ఉన్న ఫిడ్జి కళాశాల మూసి వేశారని, అందులో చదువుకునే విద్యార్థులు కొన్ని వందల మంది ముందస్తుగానే లక్షలాది రూపాయలు కోచింగ్ ఫీజులన్నీ కట్టారని కళాశాల బోర్డును తిప్పేయడంతో వారందరూ కూడా ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఇందులో ఒక్కొక్క విద్యార్థికి రూ 50 వేలు నుంచి రూ 7 లక్షల రుసుము చెల్లించారని ఒక్క రూపాయి కూడా వెనక్కి ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. కానీ అందులోనే పనిచేస్తున్నటువంటి ప్రిన్సిపల్ , కొంతమంది సిబ్బంది గోల్డెన్ ఐ పేరుతో అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే విద్యార్థులు మోసపోయి ఒకపక్క చదువుకు దూరమయ్యారని, మరొకపక్క వారు చెల్లించిన లక్షల రూపాయలకి తిరిగి తెచ్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. కానీ మోసం చేసిన వ్యక్తులను కానీ , విద్యను వ్యాపారంగా మలుచుకుంటున్న వారిపై ఎటువంటి చర్యలు చేపట్టి అడ్డుకట్టే ప్రభుత్వం వేయకపోవడం దురదృష్టకరమన్నారు. మోసం చేసి అక్రమాలకు పాల్పడుతున్న ఇలాంటి కళాశాలపై విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల, తల్లిదండ్రులు పక్షాన ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కూడా కళాశాలల్లో చేర్పించే సమయంలో ఆ కళాశాలలో సరైన ఫ్యాకల్టీ ఉన్నారా అన్ని వసతులు ఉన్నాయా లేవా ముఖ్యంగా కళాశాలకు అనుమతులు ఉన్నాయని తెలుసుకోవాలని ఏఐఎస్ఎఫ్ కోరుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధిక్ బాబు,ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి, విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ జగదీష్ కోశాధికారి సురేష్, నాయకులు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాన్యువల్ విధానంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఇచ్చిన హామీ మేరకు కౌన్సెలింగ్ ను మాన్యువల్ గానే నిర్వహించాలన్నారు. దానికి భిన్నంగా బలవంతపు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిస్తే సదరు కౌన్సెలింగ్ ను బాయ్ కాట్ చేస్తామన్నారు. ఈ నెల 8వ తేదీన డీఈఓ కార్యాలయం ఉపాధ్యాయులతో ముట్టడి కార్యాచరణ చేపడతామని తెలియజేశారు. వివిధ మండల విద్యాశాఖాధికారులలో కొందరు ఆయా మండలంలోని ఉపాధ్యాయులకు ఫోన్ చేసి వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని బలవంతం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, సదరు ఎంఈవో ల ప్రయత్నాలను నిలువరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఉమ్మడి గుంటూరు జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు సుధీర్‌బాబు, ఎమ్.కళాధర్, పెదబాబు, శ్రీనివాస్, సంపత్, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, హనుమంతరావు, సుబ్బారెడ్డి, రమేష్, ఆదినారాయణ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి కమ్యూనిస్టు పార్టీ మహాసభలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీనిలో భాగంగా శాఖ, మండల, జిల్లా మహాసభలు జరుపుకుంటామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో శాఖలు, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లాల మహాసభలు కొన్ని పూర్తి అయ్యాయని చెప్పారు. రాష్ట్రంలోని 26 జిల్లాల మహాసభలు పూర్తి అయిన తరువాత ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలు జరుపుకోబోతున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల మహాసభలు పూర్తి అయిన తరువాత సెప్టెంబర్ నెలలో చండీఘర్ నగరంలో జాతీయ మహాసభలు జరుగబోతున్నాయని తెలిపారు. దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై జాతీయ, రాష్ట్ర మహాసభల్లో ప్రధానంగా చర్చించబోతున్నామన్నారు. డిసెంబర్ 26వ తేది నాటికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మం నగరంలో లక్షలాది మందితో ర్యాలీ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 12 ఏళ్లుగా దేశాన్ని పరిపాలిస్తున్న మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేదని, ఒక్క సమస్యకు కూడా పరిష్కారం చూపలేదని విమర్శించారు. రైతులపై నల్ల చట్టాలు, నిరుద్యోగం, పేదరికం సమస్యలపై కనీసం మాట్లాడిన పాపాన పోలేదని అన్నారు. నల్లధనాన్ని కట్టడి చేస్తామని, విదేశాలలో ఉన్న రూ.70 లక్షల కోట్ల నల్లధనాన్ని వెనక్కి తెస్తామని ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు వెళ్లిన వారికి వత్తాసు పలుకుతున్నారే తప్పా వారిని వెనక్కు తీసుకురాలేకపోయారన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోగా ప్రజల మధ్య చీలిక తెచ్చి మత ప్రాతిపదికన విభజన చేసి తద్వారా మెజారిటీ మతస్తులను సంతృప్తిపరచి తమ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధం విరమించండి అని భారత్, పాక్ దేశాలను ఆదేశిస్తే రెండు తోకముడిచాయని చేసిన వ్యాఖ్యలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత దేశ ప్రధాని మోదీపై ఉందన్నారు. వ్యాపార లావాదేవీలు బంద్ చేస్తామని చెబితే భయపడి ఇరుదేశాలు యుద్ధాన్ని మానుకున్నాయని ట్రంప్ బాహాటంగా చెబుతున్నప్పటికీ మోదీ ఖండించకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుతం దేశాన్ని ట్రంప్ అవమానిస్తే దానికి జవాబు చెప్పలేని పరిస్థితిలో మోదీ ఉన్నాడని విమర్శించారు. ఇండియా కూటమి పక్షాలు దీనిపై పార్లమెంట్ సమావేశాలు జరిపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశా యన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అయిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని పట్టణాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, వృద్ధాప్య వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్ కాసా రాంబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, నియోజకవర్గ కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటియుసి నాయకులు ఉప్పలపాటి రంగయ్య, షేక్ జాన్, చిన సైదా, మహిళా నాయకురాలు దేవి, కోయ శీను, హర్ష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహాసభ ఏరియా పట్టణ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మహాసభకు ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ఉత్సాహంగా విప్లవ గీతాలు పాడి వినిపించారు.

ఉల్లాసభరితంగా 'సీ కయాకింగ్'

మచిలీపట్నం సముద్ర తీరంలో ఈ పోటీలు జరుగుతుండడంతో చూసేందుకు చిన్నారులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు. వీక్షకులతో బీచ్ సందడిగా మారింది. మసులా బీచ్ ఫెస్ట్ 2025 లో భాగంగా 3వ జాతీయ స్థాయి సీ కయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ విభాగాల్లో

ఆంధ్రప్రదేశ్‌లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఇండియాలో మూడోసారి, ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారి జాతీయ స్థాయిలో సీ కయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మిక్స్‌డ్, మాస్టర్స్ విభాగాల్లో 200, 500,2000, 5000 మీటర్ల విభాగంలో పోటీలు జరిగాయి.

కెనాయింగ్ అండ్ కయాకింగ్ పై చిన్నారుల ఆసక్తి

కెనాయింగ్ అండ్ కయాకింగ్ లో శిక్షణ పొందేందుకు చిన్నారులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. సబ్ జూనియర్ విభాగంలో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడంతో తల్లిదండ్రులతో పాటు చిన్నారులు ఆసక్తి కనబరుస్తున్నారు. జలక్రీడ కావడంతో చిన్నారులు అలల మధ్య పడవ పోటీలపై ఆసక్తి చూపుతుండటం విశేషం ఆంధ్రప్రదేశ్ లో కెనాయింగ్ అండ్ కయాకింగ్ అత్యంత ఆదరణ పొందుతుందని, రాష్ట్రంలో ఈ క్రీడ దినదినాభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం ఈ శిక్షణ విశాఖపట్నంలో ఇస్తున్నారు.

క్రీడాకారులకు మంత్రి అభినందనలు

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, శాప్ చైర్మన్ రవి నాయుడు బీచ్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ, వాలీబాల్, జాతీయ స్థాయి సీ కయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ చాంపియన్ షిప్ పోటీలను పర్యవేక్షించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామ మసీదులో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఆచరించినట్లు తెలుగుదేశం పార్టీ ఆ గ్రామ ప్రధాన కార్యదర్శి షేక్ బాబు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ఉదయం నుంచి ముస్లిం సోదరులు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ అధ్యక్షుడు షేక్ కాజా, ఉపాధ్యక్షుడు మునీర్ భాషా, షేక్ జమీబుల్లా, షేక్ వలి, తదితరులు పాల్గొన్నారని బాబు తెలిపారు.

యోగాభ్యాసంతో మానసిక వికాసం

నేడు హరిత బెరం పార్కులో ప్రత్యేక యోగా : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: భారతీయ వారసత్వ సంపద అయిన యోగాభ్యాసంతో మానసిక వికాసం సొంతమవుతుందని.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో ప్రతిఒక్కరూ పాల్గొని యోగాసనాల సాధనను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాకారం దిశగా వడివడిగా అడుగులేస్తూ ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటోందన్నారు. 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్ సరళ యోగాను రోజూ ఆచరిస్తూ జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండొచ్చని ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. యోగా ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో 18వ రోజు కార్యక్రమం:

జిల్లాలో కనీసం పది లక్షల మందికి యోగాసనాలను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక యోగా ట్రైనర్లతో పెద్దఎత్తున యోగాసనాల శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. విజయవాడలోని బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజు యోగాసనాల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. యోగా ఔత్సాహికులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అర్బన్ పీహెచ్‌సీల వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, డా. ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త డా. జె.సుమన్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఆయుష్ అధికారి డా. రామల్లేహి, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా యోగాంధ్ర పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తోన్న యోగాంధ్ర పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న ఈ పోటీల ఫైనల్స్‌ను ఐవి ప్యాలెస్ వేదికగా సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ మూడు నియోజకవర్గాల స్థాయిలో నిర్వహించినట్లు తెలిపారు. పోటీలు వివిధ వయస్సు కేటగిరీల్లో జరిగినట్లు చెప్పారు. విజేతలు తదుపరి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన యువ యోగా సాధకులను గుర్తించి, వారి నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో అనితర సాధ్యమైన ప్రతిభను కనపర్చి నగర ఖ్యాతిని పతాక స్థాయిలో నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు కే.ప్రభు దాస్, కె.షమ్మీ, రమ్యకీర్తన, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలోకి తీసుకోవాలంటే అనుమతి తప్పనిసరి: చలసాని

విశాలాంధ్ర-పెదపారుపూడి : ఇతర పార్టీల వ్యక్తులను టిడిపిలోకి తీసుకో వాలంటే ఆ పార్టీ కేంద్ర కార్యాలయం అనుమతి తప్పనిసరిగా ఉండాలని, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నడుచుకోవాలని, ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు తెలిపారు.

హోమగుండం వద్ద పూజలు

విశాలాంధ్ర-ఘంటసాల: మండల కేంద్రమైన ఘంటసాల లో శ్రీకృష్ణ ద్వారకా ఆలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 2 వ రోజైన శనివారం ఉదయం 8:15 ని'కు జొన్నలగడ్డ వెంకటేష్ దంపతులు రుత్వికుల పర్యవేక్షణలో హోమగుండం దగ్గర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రుత్విక్కుల పర్యవేక్షణలో ప్రధాన కుంభ అవగాహన శాంతి కలశ స్థాపన, ధాన్యాధివాసం, సయాదివాసం, పుష్పాదివాసం, పంచసూక్తి హోమము, సుదర్శన హోమం, హారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. నేడు 7:42 ని'కు శిఖర, శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహ ప్రతిష్ట జరగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.

తవ్వారు పూడ్చటం మరిచారు!

రోడ్డు పక్కన ప్రమాదకరంగా గుంత

విశాలాంధ్ర-ఉయ్యూరు : గండిగుంట పంచాయతీ పరిధి ఆనందపురం వద్ద విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపక్కన వాటర్ పైప్లైన్ మరమ్మతు నిమిత్తం తవ్విన పెద్ద గుంత ప్రమాదక రంగా ఉంది. జాతీయ రహదారి పక్కన ఉన్న పైపులైన్ లీకై నీరు వృధాగా పోతున్న పరిస్థితుల్లో మరమ్మత చేసేందుకు వారం రోజుల క్రితం పంచాయతీ సిబ్బంది పెద్ద గుంత తవ్వి వదిలేశారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాలపై వెళ్లేవారు గుం తలో పడి గాయాల పాలవుతున్నారు. జాతీయ రహదారి మీదకు వెళ్లే దారిలేక ఆనంద పురం గుంతతో ఇబ్బంది పడుతున్నారు. గుంత తవ్వి మరమ్మతుచేయకుండా వదిలి వే యడంతో నీరు వృధా అవుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పైప్లైన్ మరమ్మతు చేసి గుంత పూడ్చాలని కోరుతున్నారు.

ప్రతిభా అవార్డులకు విద్యార్థుల ఎంపిక

కేదారి శ్రీ లక్ష్మీ సుమ 589

ఉమ్మిటి నాగలలిత 588

విశాలాంధ్ర-పెడన : పట్టణంలో విశ్వభారతి హైస్కూల్ లో 2024-2025 వ సంవత్సరం 10 వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరచి ఇద్దరు విద్యార్థినిలు కేదారి లక్ష్మీ సుమ (589 మార్కులు), ఉమ్మిటి నాగ లలిత (588 మార్కులు) సాధించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ షైనింగ్ స్టార్స్ పేరు మీద ఇస్తున్న ప్రతిభ అవార్డులకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ అనుమకొండ గౌరీప్రసాద్ తెలిపారు. వీరికి ఈ నెల 9 వ తేది సోమవారం నాడు మచిలీపట్నంలో జరిగే జిల్లాస్థాయి కార్యక్రమము నందు 20,000/- నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంస పత్రములను జిల్లా కలెక్టరు, జిల్లా మంత్రులు, జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా అందజేస్తారని ఆయన తెలిపారు. అవార్డు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

సెయింట్ జాన్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్ విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డులు లకు ఎంపికచేయడం ఆనందదాయకమని పాఠశాల డైరెక్టరు సాబు జాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ షైనింగ్ స్టార్ అవార్డులకు డి రామ్ చరణ్ (593) ,బి శ్రీవల్లి (592) ,బి వెంకట లక్ష్మీ తేజస్వినీ (592) ,షేక్ షఫియా రోషన్ (592) ,బి ధనియా సిప్రా ఆనంద్ (585) ,ఎన్ కళ్యాణి (583) విద్యార్థులు ఎంపికైయ్యారన్నారు .వీరికి ఏపి ప్రభుత్వం 20 వేల రూపాయిలు నగదును ,ప్రశంస పత్రాలు ,మెడల్స్ ను ఈ నెల 9 వ తేది సోమవారం మచిలీపట్నం లోని జిల్లా పరిషత్ ఫంక్షను హాల్ నందు జరిగే ప్రత్యేక కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టర్ అధ్వర్యంలో రాష్ట్ర మంత్రుల చేతులమీదుగా విద్యార్థులు అందుకోవడం జరుగుతుందని సాబు జాన్ తెలిపారు .ఈ అవార్డులకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టరు సాబు జాన్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝన్సీ సాబు, అధ్యాపకులు అభినందించారు.

ప్రతిభా అవార్డు లలో జీసస్ విద్యార్థుల హవా

విశాలాంధ్ర -పమిడిముక్కల: ఇటీవల మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జీసస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండలంలో ఆరు షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డులకు ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ జి.తారాలీల తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన దామాషా ప్రకారం ఓసి విభాగంలో మద్దుల చరిత (శ్రీజీసస్ పాఠశాల),శ్రీరామ్ శిరీష(యం.కె పాఠశాల).బి.సి-ఇ లో జువేరియా ఫిరోదోజ్(జీసస్),బి.సి-బి- కాగిత యామిని (జీసస్) బి.సి.-డి గంజాల దుర్గా ప్రకాష్(జీసస్) ఎస్.సి-పొనుకుమాటి వినిత (జీసస్) ఎస్.టి- మేడా వెంకట కౌశిక్ లకు అవార్డు లు దక్కాయి. ఈ అవార్డు లు ఈనెల 9 వ తేదిన జిల్లా కలెక్టర్ మంత్రుల సమక్షంలో అవార్డు లు అందజేస్తారని తెలిసిందన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రు లకు ప్రిన్సిపాల్ తారలీల అభినందనలు తెలిపారు.

సీపీఐ గొల్లనపల్లి కార్యదర్శిగా పలగాని మధు

విశాలాంధ్ర గన్నవరం : గన్నవరం మండలంలోని గొల్లనపల్లి శాఖ మహాసభ శుక్ర వారం రాత్రి జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పలగాని మధు, సహాయ కార్యదర్శిగా కట్టవరపు బెనర్జీ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలగాని మధు మాట్లాడుతూ గ్రామంలో పార్టీని బలోపేతంలో చేస్తానని హామీ ఇచ్చారు.

కలువపాములలో మట్టి తవ్వకాలను అడ్డుకున్న అధికారులు

విశాలాంధ్ర-ఉయ్యూరు : కలవపాములలో అనుమతులు లేకుండా జరుగుతున్న మట్టితవ్వకాలను రెవెన్యూ అధి కారులు అడ్డుకుని నిలుపుదల చేశారు. గ్రామంలో అనుమతి లేకుండా మట్టితవ్వకాలు యధేచ్ఛగా జరుగుతు న్నాయన్న సమాచారం మేర అక్కడకు చేరుకున్న అధికారులు పరిశీలించగా అనుమతులు లేవని నిర్ధారించుకుని తవ్వకాలను నిలిపివేసి, ఇందుకు బాధ్యులైన కలపాల కోటేశ్వరరావు పై ఉయ్యూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT VIJAYAWADA

Arbitration Claim Petition No. 176 of 2024

BETWEEN:

M/s MARGADARSI CHIT FUND PVT. LTD., Rep. By it's Foreman- Cum- Senior Manager, K.Srinivasa Rao, 1 Town Branch, VIJAYAWADA. ... DISPUTANT

And

N.Vasudeva Rao & OTHERS ... OPPONENTS

3. Pilli Anil Kumar, S/o. P.Madhusudhana Rao, aged about 37 Years, Occupatin : Bill Collector, Emp No. 0555800. O/o Commissioner Jaggaiahpet Minicipality, Minicipal Office, Jaggaiahpet, NTR District. R/o D.No. 8-47, Torraguntapalem, Jaggaiahpet Mandal, NTR District. 521 175.

Please take Notice that the above Arbitration Ciain Petition filed by the Disputant for recovery of **Rs.46,133/-** along with subsequent interest, costs, etc and the case stands posted to **20-06-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada at **11.00 A.M. on 20-06-2025** either in person or through Advocate, otherwise the matter will be decided exparte.

(By Order of the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT VIJAYAWADA

Arbitration Claim Petition No. 175 of 2024

BETWEEN:

M/s MARGADARSI CHIT FUND PVT. LTD., Rep. By it's Foreman- Cum- Senior Manager, K.Srinivasa Rao, 1 Town Branch, VIJAYAWADA. ... DISPUTANT

And

D.Ram Kumar & OTHERS ... OPPONENTS

1. Dulapalli Ramkumar, S/o. D.Jaya Prasad, aged about 42 Years, Occupatin : Home Guard No. 410, A.O. Office, O/o Commissioner of Police, Vijayawada, NTR District. R/o D.No. 23-124-24, Krishna Hotel Centre, Ajith Singh Nagar, Vijayadada, NTR District. 520 015.

2. Maduthuri Vasu, S/o. M.Suryanarayana, aged about 41 Years, Occupatin : Barber, I.D.No. 1828, O/o City Armed Reserved Police dept, C.A.R., Labbipet, Vijayawada, NTR District. R/o D.No. 40-17-169, Near Greenland Hotel, Labbipet, Vijayadada, NTR District. 520 010.

Please take Notice that the above Arbitration Ciain Petition filed by the Disputant for recovery of **Rs.25,558/-** along with subsequent interest, costs, etc and the case stands posted to **20-06-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Opp: Priya Children Hospital, PantaKalava Road, Patamata, Vijayawada at **11.00 A.M. on 20-06-2025** either in person or through Advocate, otherwise the matter will be decided exparte.

(By Order of the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
ADVOCATE FOR DISPUTANT.
VIJAYAWADA-520 002.

IN THE COURT OF THE HON'BLE 2ND ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) : AT VIJAYAWADA

I.A.No.316/2024 IN O.S.No. 120/2024

BETWEEN:

VaddeBhavani, W/o VaddeVeerabhadra Rao, Aged about 35 Years, Properties, R/o. TF No.2, D.No. 12-260/2, Nutakki Apartments, Near Innotel Hotel, Ramarappadu, Vijayawada-521108.

.... PLAINTIFF/PETITIONER

And

1. Viswanathuni Vasudeva, S/o. Not Known, Aged about 35 Years, Business, R/o. Plot No.502, Green Park Avenue Apartments, Kollusu- Pardhasaradhi Road- 7th line, Near Vikas Public School, Prasadampadu, Vijayawada, NTR District, AP- 521 108. **Phone No. 9090787777.**

2. D.Swathi, D/o. Not Known, Aged about 32 Years, House Wife, C/o. 6-230/1, AddagiriVari Street, Madhava Fashions, Opp. Gummadi Towers, Ramavarappadu, Vijayawada, NTR, AP - 521 108, **Phone No.8341639767.**

.... DEFENDANTS/RESPONDENTS 1 & 3

వాయిదా తేది : **03-07-2025**

M/s. Royal Legal Works & Chambers
D.No. 14-8-9, NarraVari Street Opp. Ilapuram Hotel, Gandhi Nagar, Vijayawada-520003.
CellNo.8886132345

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-గన్నవరం : గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వర రావు శాఖ కార్యదర్శులను కోరారు. మండలంలోని గొల్లన పల్లిలో గొల్లనపల్లి శాఖ మహాసభ పలగాని మధు అధ్య క్షతన జరిగింది. ఈ సందర్భంగా నార్ల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గ్రామ శాఖ కార్యదర్శి జాతీయ అంతర్జా తీయ రాజకీయాలపై అవగాహన కలిగి ఉండా లని విధిం చారు. అలాగే గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభు త్వం సాధించుకున్న చట్టాలను రద్దు చేసిందని విమర్శిం చారు. దేశంలో బిజెపి మత కలలో సృష్టించి పరిపాలిస్తోం దని విమర్శించారు. కాశ్మీర్‌లో పర్యాటకులకు రక్షణ కల్పించలేని బిజెపి ప్రభుత్వం అని విమర్శించారు. దేశమే దేశంలో ముస్లింలను టెర్రరిస్టులుగా చిత్రించి విడదీసి పరిపాలించటం సరికాదన్నారు. జగన్ పరిపాలనలో జగన్ బ్రాండ్ అమ్మి పేదలను అనారోగ్యం పాలు చేశారని చెబుతున్న చంద్రబాబు అదే గ్రామంలో మద్యం ఏరులై పారుతుందని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చేసిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నిరుపేద నివేశ స్థలాలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్ట ణాల్లో రెండు సెంట్లు ఇల్లు నిర్మా ణానికి 5 లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం పట్టణ కార్యదర్శి నూతక్కి మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయరావు, చాగంటిపాటి వెంకటేశ్వర రావు, సభ్యులు కట్టవరపు బెనర్జీ, వెంగళ రంగారావు, పలగాని మధు, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి : ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర-కూచిపూడి: ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శనివారం ఎమ్మె ల్యే వర్ల కుమార్ రాజా కూచి పూడి బస్‌స్టేషన్‌లో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని తెలిపారు. ఎంజిఎన్ఆర్ఈజి ఎస్ ఆధ్వర్యంలో కూచిపూడి పంచాయతీకి సరఫరా చేసిన మొక్కలను బస్టాండ్ ఆవరణలో నాటిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే పుష్ప నాదం, పంచాయతీ వార్డు సభ్యుడు కాకర్ల శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంపటి గోపాలకృష్ణ, సొసైటీ మాజీ అధ్యక్షుడు, జనసేన నేత రామ్ శెట్టి రాజు లతోపాటు పలువురు పాల్గొన్నారు

నిస్వార్థ త్యాగానికి ప్రతీక 'బక్రీద్'

విశాలాంధ్ర-పమిడిముక్కల: అల్లాహ్ ఆజ్ఞ అనుసరించి ఇస్లాం ప్రకారం ముస్లిం లు నిస్వార్థంగా, అసూయ లేకుండా రాగద్వేషాలు లేని త్యాగానిరతిని వ్యాపింప చేయడం బక్రీద్ ముఖ్య ఉద్దేశ్యమని అలినఖీపాలెం లో హుస్సేన్ కమిటీ మృతి గురువు మౌలానా మీర్జా ఇబ్రహీం అలీ స్నేహనీ తెలిపారు. శనివారం అలినఖీపాలెం,ఫత్తేలంక వీరంకిలాకు వీరంకి కపిలేశ్వరపురం గురజాడ తదితర గ్రామాల్లో ముస్లిం లు బక్రీద్ పండుగ ని ఘనంగా జరుపుకున్నారు.గురువులు ఇబ్రహీం త్యాగనిరతి వివరించారు.

ఘనంగా బక్రీద్ పర్వదినం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ జాని ఆధ్వర్యంలో ఈద్గా మైదానంలో పెద్దఎత్తున ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారన్నారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తున్నద న్నారు. భక్తి భావానికి, విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను ముస్లిం సోదరులందరూ భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని, ఆకాంక్షిస్తూ అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలన్నారు.

మొవ్వ మండలంలో ఘనంగా ఈద్ ముబారక్ వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో శనివారం బక్రీద్ పండగ వేడుకలను ముస్లింలు అత్యంత వైభవంగా నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా ముస్తాబైన ఈద్గాహ్.లుమసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఖురాన్ పఠించిబక్రీద్ విశిష్టతను ఇమామ్ లు వివరించారు. మండలంలోని మొవ్వ, భట్ల పెనుమర్రు, పెదపూడి, కోసూరుతురకపాలెం, నిడుమోలు, కాజలోని ఏడు మసీదులలో నిర్వహించుకొని పేదలకు దానధర్మాలు చేశారు.

ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర-చల్లపల్లి: చల్లపల్లిలో బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లింసోదరులు గ్రామంలోని మసీదుల వద్ద నుంచి అల్లాహు అక్బర్ నినాదాలు చేస్తూ ర్యాలీగా ఈ మైదానానికి చేరుకున్నారు. ఖురాన్ గురువు సమక్షంలో ఈద్ ఉల్ అజా పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక నమాజులు చేశారు. ప్రపంచ శాంతి, పేదరిక నిర్మూలన కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. స్మశానవాటికలో తమ పూర్వీకుల సమాధులకు పుష్పాలంకరణ చేసి నివాళులు అర్పించారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

విశాలాంధ్ర, ఉయ్యూరు : బక్రీద్ పర్వదిన వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక పెద్ద మసీదు, చిన్న మసీదులో ప్రత్యేక ప్రార్థనలో వందలాది మంది భక్తులు పాల్గొని అల్లాను ప్రార్థించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అంజిమెన్ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరాలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటూ కనిపించారు. ప్రత్యేక వంటకాలతో ముస్లిం కుటుంబాలు ఘనంగా పండుగ వేడుకలు జరుపుకున్నాయి.

ప్రజారోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రజారోగ్య పరిరక్షణపై సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిపెట్టి ప్రతి కుటుంబానికి పెద్దకొడుకుగా నిలుస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్నారని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండలపరిధిలోని రామవరపుమోడి గ్రామానికి చెందిన కాగిత పైడమ్మా గత కొంతకాలంగా అనారోగ్యం కారణంగా ప్రవేటు హాస్పిటల్లో మెరుగైన చికిత్స పొందింది. చికిత్స నిమిత్తం అయిన ఖర్చులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,54,653 చెక్కును బాధిత కుటుంబానికి అందజేసారు.

కూచిపూడి 'పల్లెబాట'లో శాసనసభ్యులు.

విశాలాంధ్ర-కూచిపూడి : ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా శనివారం పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకు న్నారు. కూచిపూడిలో శుక్రవారంరాత్రి 'పల్లెనిద్ర' చేసిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించారు. పెదపూడి జగనన్న కాలనీలో సమస్యలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాస్, మొవ్వ ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంపటి గోపాలకృష్ణ, కాకర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: తీర ప్రాంత రైతాంగం కూడా తమ పొలాల్లో తప్పనిసరిగా భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని అవనిగడ్డ వ్యవసాయ శాఖ సహాయకులు జయప్రద అన్నారు. శనివారం మండల పరిధిలోని రామకృష్ణాపురంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా రైతులతో శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు నేరుగా సమావేశమై రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను, ఆ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో అనే విషయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కృషి విజ్ఞాన శాస్త్రవేత్త సుధారాణి, జూనియర్ శాస్త్రవేత్తలు రేణుక, గ్రామ వ్యవసాయ సహాయకురాలు నాగలక్ష్మి, రైతుల పాల్గొన్నారు.

9న ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-చల్లపల్లి : 2025- 26 విద్యా సంవత్సరానికి చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో 6, 7 తరగతుల ప్రవేశానికై స్థానిక విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రకటనలో తెలిపారు.

సొంత నిధులతో పంట బోదెల పూడికతీత



విశాలాంధ్ర-పెద పారుపూడి : మండలంలోని మహేశ్వర పురంలో పంట కాల్వల నుంచి వచ్చే సాగు నీరు పంట బోదెలతో పొలాలలోకి వెళ్లాలంటే ఇబ్బందుల దృష్ట్యా రైతులు సొంత నిధులతో పూడిపోయిన పంట బోదెలను ప్రొక్లైన్ సాయంతో పూడిక తీయించారు. ఇకనైనా పాలకులు, అధికారులు పట్టించుకొని రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఆగిన కృష్ణా జలాలు

- లబోదిబోమంటున్న గిరిజనులు
- వారం రోజులుగా నిలిచిన కృష్ణా జలాలు
- ట్రాక్టరు ట్యాంకర్ రిపేర్లతో నీటి సరఫరా నిలిచింది : ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

విశాలాంధ్ర-ఎ కొండూరు : మెట్ట గిరిజన ప్రభావిత ప్రాంతమైన ఎ కొండూరు మండలంలో కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో వారం రోజులు నుండి కృష్ణా జలాలు సరఫరా నిలిచి పోయినట్లు గిరిజన తండా వాసులు తమ గోడును వెళ్ళ బోసుకుంటున్నారు. అసలే కిడ్నీ వ్యాధులతో వందలాది మంది గిరిజనులు కిడ్నీ వ్యాధులతో మరణించిన విషయం విదితమే. తాగునీటిలో సిలికా ఫ్లోరైడ్ అధిక శాతం ఉండటం తో కిడ్నీ వ్యాధి మరణాలు సంభవించాయని, మరణాల శాతం తగ్గించడానికి ప్రభుత్వం కృష్ణా జలాలను సరఫరాను రెడ్డిగూడెం మండలం కుదప కృష్ణా జలాలు సంపు నుండి ట్రాక్టర్ ట్యాంకర్‌లతో గిరిజన తండాలకు సరఫరాను చేస్తున్నారు. కానీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వారాల తరబడి నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరఫరా విషయంలో అప్పుడు అప్పుడు ఎందుకు జాప్యం జరుగుతుందో అంతుబట్టిన ప్రశ్నగా మారిందని గిరిజనులు వాపోతున్నారు. వారం రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో మరోపక్క మంచినీళ్లు రాకపోవడంతో తీవ్రమైన మంచినీటి సమస్యను ఎదుర్కొం టున్నామని గిరిజనులు వాపోతున్నారు. కృష్ణా జలాలు సరఫరాతో కిడ్నీ వ్యాధులు కాస్తంత తగ్గుముఖం పట్టాయని, మరళా కిడ్నీ వ్యాధుల తీవ్రత ఎక్కడ పెరుగుతుందో గిరిజనులు ఆందో ళన చెందుతున్నారు. గిరిజన కిడ్నీ బాధితులు కృష్ణా జలాలు సరఫరాలో స్థానిక ఎమ్మెల్యే తక్షణమే కృష్ణా జలాలు సరఫరాను పునరుద్ధించాలని జిల్లాస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసి త్వరగతిన కృష్ణా జలాల సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కేఎల్‌యూ విద్యార్థుల హవా

విశాలాంధ్ర-తాడేపల్లి : క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కేఎల్‌యూ విద్యార్థుల హవా కొనసాగుతోంది. ఇప్పటికే ఇంజనీరింగ్ విభాగ ంలో వంద శాతం ప్లేస్‌మెంట్స్ రికార్డు సాధించగా మేనేజ్‌మెంట్, వ్యవసాయ, ఫార్మసీ ఇతర డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల విద్యార్థులు సైతం 155కు పైగా కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ తెలిపారు. శనివారం వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ యూని వర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల కంపెనీలకు చెందిన సీఈఓలు బొల్లినేని సురేష్ బాబు, డాక్టర్ పి.వేణుగోపాలరావు, శామ్యూల్ ఫిలిప్ బాబు, వీఎస్ఆర్, ప్రసాద్ ఓరుగంటి, రామ్ చందర్ సౌందర్ రాజన్‌లు కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా హాజరయి విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల విషయంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అందులో భాగంగానే ఈ ఏడాది 450కి పైగా జాతీయ కంపెనీలు, 50కి పైగా అంతర్జాతీయ కంపెనీలు ప్రాంగణ ఎంపికల కోసం తమ యూనివర్సిటీకి వచ్చాయని వెల్లడించారు. యూనివర్సిటీ ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్ మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీలో ఏ కోర్సు చదివినా మంచి ప్యాకేజీతో ప్లేస్‌మెంట్ వచ్చేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, అకడమిక్ అడిషనల్ డీన్ హరికిరణ్ వేగే, స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, ప్లేస్‌మెంట్ అసోసియేట్ డీన్ డాక్టర్ పి.చలపతి, సీనియర్ డైరెక్టర్ డాక్టర్ శరవణబాబు, అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర పీఠాధిపతిని సందర్శించిన యతీశ్వరులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక అరం డల్ పేటలో అవిచ్చి న్నంగా గురు పరంపరను కొనసా గిస్తూ శ్రీ శృంగేరీ శ్రీ విరూ పాక్ష శ్రీ పీఠము జగద్గురు గంభీరానంద భారతీ స్వామి వారి కరకమలములచే 47వ జగద్గురువులుగా పర శివానంద భారతీ స్వామి వారిని ఉత్తర పీఠాధి పతిగా పట్టాభిషిక్తులు అయిన సందర్భంగా భారతీ సాంప్రదాయ యతీశ్వరులు నరసింహ భారతీ, వాసు దేవానంద భారతీ, ఆదిత్యానంద భారతీ, హంస శివా నంద భారతీ స్వామీ, ఆధ్యాత్మిక సాధనా పరులు ఎస్వీ ఎస్ సోమయాజి, లలితేంద్ర యోగి, మున్న ంగి వెంకట రాయ శర్మ తదితరులు స్వామి వారిని కలసి అభినంద నలు తెలియజేశారు. తదనంతరం విద్యా రణ్య మహాస్వామి ప్రతిష్ఠ శ్రీ చక్రము 1932లో గుం టూరు నగరంలో స్థిర ప్రతిష్ఠ గావించబడిందని చెప్పారు. గుంటూరు నగరంలోని శ్రీ పీఠంలో కొలువై ఉన్న పీఠాధిష్ఠాత్రి రాజరాజేశ్వరి, ప్రతాప భారతీ అమ్మ వారికి, విద్యా రణ్యుల శ్రీ చక్రమునకు నిత్యార్చనలు, నైమిత్తికోత్సవములు గురుపరంపరగా కొనసాగుతున్న దని ఆశీ.పూర్వక అనుగ్రహభాషణం చేశారు. కార్యక్ర మంలో శ్రీ పీఠం కార్యదర్శి గబ్బిట శివరామకృష్ణ ప్రసాద్, సభ్యులు బీఎస్ఆర్ కృష్ణప్రసాద్, ఎంఆర్కే పరమహంస, యాబలూరి లోకనాథ శర్మ, చింతలపాటి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

శరణాలయం బాలబాలికలకు అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : చినకాకాని ఫైన్ ఆనంద శరణాల యంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం ముఖ్య సలహా దారులు అద్దేపల్లి గణపతి తన జన్మదినో త్సవాన్ని పురస్కరిం చుకొని శనివారం బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను బాలబాలికల మధ్య గణపతి కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లా డారు. బాల బాలికలు తాము అనుకున్న లక్ష్యాలు చేరుకోవడానికి కష్టపడి చదవాల న్నారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటేనే ఏదైనా సాధించ గలుగుతారన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలన్నారు. శరణాలయ ంను సుమారు రెండు దశాబ్దాల నుంచి నడుపుతూ నాయక్ దంపతులు బాలబాలి కలకు చేస్తున్న సేవలు అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనర సింహ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మేకల మోహన రావు, అడ్వకేట్ గూడవల్లి ప్రదీప్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జియో జీఎం ఈపూరి అనూఫ్, వ్యాపారవేత్త వెంకటేష్ గుప్తా, ఫైన్ ఫౌండే షన్ చైర్మన్ డీజీ నాయక్, మంచికలపూడి అద్దేపల్లి గణపతి యూత్ ప్రతినిధులు పెరవల్లి అఖిల్, అద్దేపల్లి నితిన్, నవీన్, సాయి అశ్రుత రియల్ ఎస్టేట్ అధినేత డి.కిరణ్, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శరణాలయం నిర్వాహకులు, బాల బాలికలు అద్దేపల్లిని శాలువాతో సత్కరించి బొకేను అందజేశారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ :వినుకొండ, పల్నాడు ప్రాంతంలోని విద్యార్థుల చదువుల కోసం ప్రత్యేక సహాయం అందించేందుకు సంసిద్ధంగా ఉంటా నని ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చదువుకుంటున్న ముస్లిం పిల్లలను ప్రోత్సహించేలా ఉపకారవేతనాలు పంపిణీ చేపట్టాలని కోరుతున్నానని, అందులో తనవంతు కూడా భాగస్వామ్యం అవుతానని ఆయన హామీ ఇచ్చారు. ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ తెలుపుతుందన్నారు. అదే స్ఫూర్తితో ఏటా ముస్లింలు ప్రతి మసీదు నుంచి కొంత డబ్బు వసూలు చేస్తే తాను రానున్న పదేళ్లు 25% ఇస్తానని, ఎంత సేకరిస్తే అందులో 25% ఇస్తానన్నారు. త్యాగానికి, బలి దానానికి గుర్తుగా నిర్వహించే బక్రీద్ వేడుకలు వినుకొండలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. తిమ్మాయ పాలెం రోడ్డులోని ఈద్గా మైదానంలో నిర్వహించిన సామూహిక ప్రార్థనల్లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఈద్గా మైదానానికి తరలివచ్చిన ముస్లిం సోదరులకు బక్రీద్ శు భాకాంక్షలు తెలియ జేశారు. ఈద్గా అభివృ ద్ధికి రూ.40 లక్షలు మంజూరు చేయించామని, వచ్చే రంజాన్ నాటికి ఆ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పేదరి కాన్ని అధిగమించాలంటే చదువు చాలా అవసరమని, ముస్లింలు తమ పిల్లలను బాగా చదివించాలని కోరుతున్నట్లు చెప్పారు. ముస్లింలు ఆర్థిక ప్రగతి సాధించాలని, చదువులో ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

లావు శ్రీకృష్ణదేవరాయులుకు అభినందనలు

విశాలాంధ్ర-పెదకూ రపాడు : ఏపీ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టెటివ్ కమిటీ చైర్మన్‌గా నియమి తులైన లావు శ్రీకృష్ణ దేవరాయులు రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది రాల గంగాధర్ ఒక ప్రకటనలో అభినందనలు తెలియ జేశారు. నిత్యం రైతుల కోసం ఆలోచిస్తూ అటు అన్న దాతకు, ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో కృషి చేస్తూ, పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపించే ప్రజానేత లావుశ్రీకృష్ణ దేవరా యులకు అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. భవిష్య త్తులో రాజకీయంగా వారు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మద్దిరాల గంగాధర్ కోరారు.

నూతన కమిటీలను క్షేత్రస్థాయిలో వేగవంతం చేద్దాం

విశాలాంధ్ర-పెదకూరపాడు : జూలై 7న ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు గ్రామస్థాయిలో అన్ని సామాజిక వర్గాలతో విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ దుండు రామకృష్ణ పిలుపునిచ్చారు. పెదకూరపాడు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల పెద కూరపాడు నియోజకవర్గంలోని మండల ఇన్‌చార్జ్‌లతో పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ దుడ్డు రామకృష్ణ మాదిగ శని వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుడ్డు రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ అభినవ అంబే ద్కర్, మహాజన నేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదే శాల మేరకు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఇన్‌చార్జ్‌లు అందరూ గ్రామ స్థాయిలో ఎమ్మా ర్పీఎస్, అన్ని అనుబంధ సంఘాల నూతన కమిటీ నిర్మా ణాలను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కంచర్ల జానుబాబు, వేమవరపు జీవన్‌కుమార్, పెదకూరపాడు నియోజకవర్గంలోని మండల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మంగళగిరి : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పల్లపు శ్రీహర్షకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ రూ.లక్ష ఆర్థిక సహాయం చేసింది. చిలకలూరిపేట మం డలం కావూరి గ్రామానికి చెందిన పల్లపు శ్రీహర్ష విజయవాడలోని శ్రీచైతన్య స్కూలులో చదివి ఇంటర్మీడియట్ ఫలితాలలో 1000 మార్కులకు గాను 921 మార్కులు సాధిం చాడు. ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించినందుకు శ్రీహర్షను అభినందిస్తూ తదుపరి ఇంజనీరింగ్ విద్య కోసం గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రోత్సాహకంగా రూ.లక్ష నగదు బహుమతిని అంద జేసింది. శనివారం చిలక లూరిపేట తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ చేతుల మీదుగా సదరు చెక్కును విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ మాట్లా డుతూ సామాజిక సేవ దృక్పథంతో గివింగ్ బ్యాక్ టూ సొసైటీ నిర్వహి స్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని చెప్పారు. విద్యా, వైద్య పరంగా ప్రజలకు ఉపయోగపడే పనులు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తుండడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని సమాజ సేవకు కేటాయించాలని కోరారు. సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని సూచిం చారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తమ ఉన్నత విద్యను మంచి లక్ష్యంతో, క్రమశిక్షణతో పూర్తి చేసి కుటుంబానికి, సమాజా నికి ఆదర్శంగా, చేయూతగా నిలవాలని కోరారు.

ఘనంగా బక్రీద్

విశాలాంధ్ర-తాడి కొండ : ముస్లింల పర్వదినం బక్రీద్‌ను శనివారం ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలోని ఏడు మసీదు సెంటర్ల నుంచి బయలుదేరిన ముస్లిం సోదరులు బస్టాండ్ సెంటర్‌లో కలు సుకున్నారు. ర్యాలీగా బయలుదేరిన ముస్లింలు అల్లాహు అక్బర్ అల్లా అంటూ దారి పొడవునా అల్లాను స్మరించు కున్నారు. అనంతరం ఈద్గా మైదానానికి చేరుకు న్నారు. మత పెద్ద పేస్ మామ్ ఖురాన్ చదివి వినిపించారు. బక్రీద్ ప్రాధాన్యతను వివరించారు. కంతేరు, లాం, పొన్నె కల్లు, రావెల, బేజాతపురం, పాములపాడు, నిడుముక్కల, మోత దక గ్రామాలలో బక్రీద్ పర్వదినం జరిగింది. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలింగణం చేసుకున్నారు.

ప్రతిభ అవార్డుకి ఎంపికైన సెయింట్ జాన్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక సెయింట్ జాన్స్ హై స్కూల్ విద్యా ర్థులు ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మహేశ్వరి 589, కె.సంజీవ రాజు 588, ఎం.భార్గవి 578 అత్యధిక మార్కులు సాధించడంతో ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్టు సెయింట్ జాన్స్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ బినోమ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిభా అవార్డుకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఎం.నీల్ కుమార్ అభినందనలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు, సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

లింగంశెట్టిని సత్కరించిన వెంకటరెడ్డి

విశాలాంధ్ర-పెదకాకాని : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ క్రమ శిక్షణా సంఘం చైర్మన్‌గా రెండవసారి నియమితులైన మాజీ ఎమ్మెల్యే, మాజీ గుంటూరు జిల్లా డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరావుని శనివారం గుంటూరులో వారి నివాసంలో మర్యాద పూర్వకముగా కలిసి దుశ్శాలువతో సత్కరించిన గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జొన్నల వెంకటరెడ్డి, బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ గద్దం విజయపాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఆదివారం 08 । జూన్ । 2025

నవీన స్కూల్ విద్యార్థిని అన్యూన్యకు షైనింగ్ స్టార్ అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పదవ తరగతిలో 595 అత్యధిక మార్కులు సాధించిన నవీన విద్యాసంస్థలకు చెం దిన పదవ తరగతి విద్యార్థిని కాకు మాను అన్యూన్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ షైనింగ్ స్టార్ అవార్డుకు ఎస్సీ బాలికల కేటగిరీలో ఎంపికయ్యారు. మండలానికి ఏడుగురు చొప్పున ఎంపి కయ్యే అంశాలలో గుంటూరు నగరం నుంచి ఒకే కార్పొరేట్ హై స్కూల్ నుంచి ఐదుగురు ఎంపిక కాగా, ఒక కార్పొరేట్ హై స్కూల్ నుంచి ఒకరు ఎంపిక కాగా, నవీన విద్యాసంస్థల నుంచి ఒక విద్యార్థినీ ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా కాకుమాను అన్యూన్యను నవీన విద్యాసంస్థల చైర్మన్ ఏరువా చిన్నపరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఏరువ నవీన్ రెడ్డిలు అభినందించారు. జూన్ 9వ తేదీన ఉదయం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగే షైనింగ్ స్టార్స్ అవార్డు ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో అన్యూన్యకు రూ.20 వేలు నగదుతో పాటు ఒక మొమెంటో, ప్రశంసా పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు అందించి సత్కారం గావించనున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అన్యూన్య మాట్లాడుతూ ట్రిపుల్ ఐటిలో సీటు సాధించి ఇంజనీరింగ్‌లో ప్రోగ్రామింగ్, రోబోటిక్ చదవాలని లక్ష్యం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థిని తల్లి కల్పన నవీన విద్యాసంస్థల చైర్మన్‌కు, ప్రధానోపాధ్యాయులకు ఇతర ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ సంస్కరణలపై నేడు ఏబి వెంకటేశ్వరరావుతో ముఖాముఖి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పోలీస్ సంస్కరణ లపై రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావుతో ముఖాముఖి కార్యక్రమం ఈనెల 8వ తేదీన ఆదివారం ఉదయం 9.30 గంటలకు గుంటూరు రామన్నపేట లోని జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శనివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా పోలీస్ సంస్కరణల అవసరం.. పోలీస్ వ్యవస్థకు స్వయం ప్రతిపత్తి..పోలీస్ వ్యవస్థలో రాజకీయ జోక్యం.. విచార ణలో భాగంగా బల ప్రయోగం అవసరమా ? ఆధునికత నూతన సాంకేతి కత వినియోగం తదితర అంశాలపై ఏబి వెంకటేశ్వరరావు, గుంటూరు నగరంలోని పలు పౌర సంస్థలు, ప్రజా సంఘాలు, మేధావులతో చర్చిస్తా రని, రాష్ట్రంలో శాంతి భద్రతలు కోరుకొనే ప్రజాస్వామ్య వాదులందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అనుచిత వ్యాఖ్యలపై రాజధాని మహిళల నిరసన

విశాలాంధ్ర-తుళ్లూరు: ఓ మీడియా ఛానెల్ నిర్వహిస్తున్న కెఎస్ఆర్ విత్ లైవ్ డిబేట్‌లో 'జర్నలిస్ట్' పత్రిక నిర్వాహకులు వివిఆర్ కృష్ణంరాజు తమను, రాష్ట్ర మహిళలను కించపరుస్తూ మాట్లాడారంటూ రాజధాని మహిళా రైతులు, రైతులు, రైతు కూలీలు మండిపడ్డారు. జర్నలిస్టుల ముసుగులో రాజధాని అమరావతిపై విషం చిమ్ము తున్న ద్రోహు లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శని వారం వివిధ గ్రామాల నుంచి తుళ్లూరుకు చేరుకున్న రైతులు, మహిళలు పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ జరిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కృష్ణంరాజు, సాక్షి టివి ప్రతినిధి కొమ్మినేని శ్రీనివాసరావు చిత్రపటాలను చెప్పులతో కొట్టారు. అమరావతిని వేశ్యల రాజధానిగా పోల్చిన దుర్మార్గులను 24 గంటల్లో అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. శ్రీనివాసరావు, కృష్ణం రాజును వెంటనే అరెస్ట్ చేయాలని, సాక్షి యాజమాన్యం తరపున వైఎస్ భారతి క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. రాష్ట్రానికి రాజధాని కావాలన్న సంకల్పంతో వారసులకు ఇవ్వాల్సిన భూములను రాజధాని నిర్మాణానికి ఇస్తే మహిళా రైతులను ఇష్టమొచ్చినట్లు అవమాన కరంగా మాట్లాడతారా.. అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి దళిత జెఎసి కో కన్వీనర్ మేరిగ నాగేశ్వరరావు(బుజ్జి) మాట్లాడుతూ ఎస్సి నియోజక వర్గమైన తాడికొండలో రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని, దీనిని వేశ్యల రాజధాని అంటే.. ఎస్సి లను అంటున్నారా.. అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై అవాకులు, చవాకులు పేలితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

క్యాన్సర్‌పై నేడు సమగ్ర అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవగాహన సంస్థ గత పదిహేను సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్య సభలలో భాగంగా ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో 'క్యాన్సర్'పై సమగ్ర అవగాహన సభ జరుగుతుందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభకు కిమ్స్ చక్ర ఆంకాలజీ సెంటర్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణురాలు డాక్టర్ టి.మహతి ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్న క్యాన్సర్ గుర్తింపు, నివారణ, చికిత్సల గురించి డాక్టర్ మహతి అవగాహన కలుగజేస్తారని, సందేహాలను నివృత్తి చేస్తారని, ఆరోగ్యాభిలాషులందరూ ఆరోగ్య సభను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

త్యాగం, సహనం ఐకమత్యానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-గుంటూరుసిటీ: త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీక పవిత్ర బక్రీద్ అని ఐపిడి కాలనీ ఈద్గా ప్రెసిడెంట్ మీర్ అబ్బాస్ అలీ తెలిపారు. శనివారం బక్రీద్ పర్వదిన సందర్భంగా ఈద్గాలో పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. మీర్ అబ్బాస్ అలీ మాట్లాడుతూ గత 30 సంవత్స రాలుగా ఈద్గాలో ప్రార్థనలు నిర్వహిస్తూ అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామని, మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మోహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో షామియానాలు, కార్పెట్లు, కూలర్లు, వాటర్ డ్రమ్ములు మినరల్ వాటర్ ఏర్పాటు చేశారన్నారు. ఎమ్మెల్యేకి ఈద్గా కమిటీ తరపున అధ్యక్షులు మీర్ అబ్బాస్ అలీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు షేక్ మునీర్, షేక్ మీరావలి, హద్దు, అమిర్ భాష, షేక్ జక్రియ జాని, మస్తాన్, ముజీబ్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులపై సందిగ్ధత తొలగించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ పాఠశాలల సంబంధించి స్కూల్ అసిస్టెంట్స్ ప్రైమరీ స్కూల్స్ హెచ్ఎం పదోన్నతుల విషయంలో ఏర్పడిన సందిగ్ధ తను తొలగించాలని ఎస్టీయూ, యూటీఎఫ్ సంఘాల నాయకులు ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి రేణు కను శనివారం కోరారు. ఈ మేరకు ఆమె కార్యా లయంలో కలిసిన నాయకులు మంజూరు కాబడిన పోస్టులు, ప్రస్తుతం చూపించిన ఖాళీలు, డీఎస్సీకి చూపించబడిన ఖాళీలు అన్ని వివరాలను తెలియ జేశారు. ఇంకా పెండింగ్‌లో ఉండి ఇవ్వాల్సిన పదోన్నతులు ఇవ్వాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి స్పందిస్తూ పాఠశాలల వారీగా వివరాలు సేకరించి కచ్చితంగా ఇవ్వాలని సంబంధిత అధికా రులకు ఆదేశించారు. సీనియర్ లిస్టులో ఉన్నటు వంటి ఉపాధ్యాయులకు సమాచారం అందించి ఉపా ధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి, వెంటనే వారికి కూడా పదోన్న తులు ఈ రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు, ఉపాధ్యాయులకు విద్యా ర్థులకు ఎటువంటి నష్టం రాకుండా చర్యలు చేపటా ్టలని కోరారు. ఉపాధ్యాయ సంఘాల కోరిక మేరకు మరొక పది మంది ఉపాధ్యాయులకు మేలు కలుగు తుందని, సమస్యను డీఈఓ దృష్టికి తీసుకుని రాగానే స్పందించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారికి ఉపా ధ్యాయ సంఘాల ఐక్యవేదిక తరపున కృత జ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, ఎస్టీయూ రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు, యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివా సరెడ్డి, కార్యదర్శి కె.తిరుపతి స్వామి ఎస్టీయూ పల్నాడు జిల్లా కార్యదర్శి వి.అక్కయ్య, కోటేశ్వరరావు, విజయ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ఎస్‌బీఐ చేయూత

విశాలాంధ్ర-నరసరావుపేట: మహిళలు, రైతులు, యువత ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేయూతనిస్తుందని రీజనల్ మేనేజర్ పి రవికుమార్ తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంలో ప్రకాష్ నగర్ లో గల ఎస్‌బిఐ (ఏడిబి) ఆధ్వర్యంలో మహిళలు, రైతులు, యువత అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రీజినల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలలోని మహిళలకు లక్ష నుండి పది లక్షల వరకు వ్యాపార నిమిత్తం, నాలుగు ఎకరాలు పైబడిన రైతులకు కోటి రూపాయల వరకు, యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఏడిబి) శాఖ మేనేజర్ ఎం పాల్ బెజా లీల్, ఎస్‌బిఐ (ఏడిబి) ఫీల్డ్ ఆఫీసర్ ఎం రమణయ్య, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, సిబ్బంది, వెలుగు ఏపీఎం భరత్, సీసీలు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హైందవ ధర్మ పరిరక్షణకు శివస్వామి చేస్తున్న కృషి ప్రశంసనీయం

- మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-తుళ్లూరు : హైందవ ధర్మ పరిరక్షణకు శివస్వామి చేస్తున్న కృషి ప్రశంసనీయమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ అన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం మండలం శివారు గ్రామం తాళ్లాయపాలెంలోని శ్రీ శైవ క్షేత్రంలో ధర్మో రక్షతి రక్షితః ట్రస్టు నూతన భవనాన్ని మంత్రి శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీ శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి ట్రస్ట్ ద్వారా 64 సేవా విభాగాలు ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. గో సంరక్షణ ద్వారా ఆరువేల గోవులను రక్షించి వాటి పోషణ బాధ్యత చూస్తున్నారని, సంస్కృతి పట్ల యువతకు అనేక కార్యక్రమాలు నిర్వహి స్తున్నారని చెప్పారు. క్యాన్సర్ రాకుండా మెడికల్ వాటర్ కాపాడుతుందన్నారు. మెడికల్ వాటర్‌ను ల్యాబ్‌కి పంపి పరీక్షలు చేస్తే 180 రోగాలు నయం చేసే గుణం ఉందని తేలిందన్నారు. దాతలు వెంకట సతీష్, ఉమారాణి దంపతులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. శివస్వామి మాట్లాడుతూ ట్రస్ట్ కేంద్రంగా రాష్ట్రంలో 8 వేల మంది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు.

హ్యూమన్ రైట్స్ జాతీయ జాయింట్ సెక్రెటరీగా జీవై సాయికృష్ణ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం ఎర్రబాలెంకు చెందిన సీనియర్ జర్నలిస్టు జీవై సాయికృష్ణ జాతీయ మానవ హక్కుల సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. గతంలో పలు టీవీ చానల్స్‌లో పనిచేసిన అనుభవంతో పాటు హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. నూతనంగా ఆయ నను తిరిగి హ్యూమన్ రైట్స్ జాతీయ జాయింట్ సెక్రెటరీగా నియా మకం చేసినట్టు జాతీయ అధ్యక్షుడు జ్యోతిశ్వర్ రెడ్డి తెలియజేశారు.

మందులు పెట్టుకునే బాక్సులు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జ్, ప్రముఖ గైనకాల జిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, 6వ బండల బీజేపీ నాయ కులు వేమూరి అనిల్ కుమార్, మైలవరపు ప్రవీణ్‌లు నాజ్ సెంటర్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు మందులు పెట్టుకునే ఐరన్ బాక్సులు ఆ సెం టర్ అధికారులకు శనివారం అందజేశారు. డాక్టర్ ఉమా శంకర్ మాట్లా డుతూ ప్రజల అవసరార్థం బీజేపీ ఏదైన ఒక హామీ ఇచ్చిందంటే దానిని అమలు చేయటంలో ముందుండే నాయకులు బీజేపీ నాయకులని అన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ 6వ మండల అధ్యక్షులు మలిశెట్టి పవన్ కుమార్, సీనియర్ నాయకులు సురేష్ కుమార్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గురజాల: సీపీఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర సమరయోధులు చంద్ర రాజేశ్వర రావు 111వ జయంతి సంద ర్భంగా గురజాల పట్టణం లోని మందపాటి నాగిరెడ్డి భవన ంలో గల సీపీఐ పార్టీ కార్యాల యంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ చంద్ర రాజేశ్వరరావు చిత్రపటా నికి పూలమా లలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చంద్ర రాజేశ్వరరావు అందించిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని ఆ తర్వాత ఎన్నో భూ పోరాటాలు చేసిన రథసారథి చంద్ర రాజేశ్వరరావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం అందజేసి గౌరవించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. దాదాపు 24 సంవత్స రాల పాటు భారత కమ్యూ నిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేసిన ఆయన కార్మిక దళిత పేద వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, అదేవిధంగా జమీందారీ వ్యవస్థ రద్దుకు విశేష కృషి చేశారని ఈ సందర్భంగా హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివా చారి, జక్కా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి నిదర్శనం బక్రీద్ : ఎమ్మెల్యే చదలవాడ

విశాలాంధ్ర-నరసరావుపేట: త్యాగం, ప్రేమ, కరుణ, మతసామ రస్యానికి నిదర్శనం బక్రీద్ పర్వదినమని నరస రావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.చదల వాడ అరవిందబాబు అన్నారు. శనివారం షాదీ ఖానా ఈద్గా నందు బక్రీద్ నమాజ్ దువా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొ న్నారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా ఈ పండుగ చేసు కుంటారని, మతాలకు అతీతంగా ప్రజలంతా ప్రేమాను రాగాలతో జీవించాలని మతం వేరైనా మానవులమంతా ఒకటేనని ప్రతి పండుగ మనకు గుర్తు చేస్తుందన్నారు.

తొలి ఏడాదిలోనే 80% హామీల అమలు : చీఫ్ విప్ జీవీ

- ఏనుగుపాలెంలో ఇంటింటికీ కుళాయి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 80శాతం హామీలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సూపర్ సిక్స్ సహా ఇచ్చిన ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలి పారు. కేంద్రంనిధులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఎగ్గొట్టి, ఎన్నో పథకాల్ని ఆపేసిన వైకాపా ప్రభు త్వానికి, ఏడాదిలోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు స్పష్టంగా గమనిస్తు న్నారన్నారు. వినుకొండ నియోజకవర్గం లోని ఏనుగు పాలెంలో జల్‌జీవన్ మిషన్ కింద రూ.71 లక్షల వ్యయ ంతో తాగునీటి ట్యాంక్, ఇంటింటికీ కుళాయి పథకానికి శనివారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శంకు స్థాపన చేశారు. డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికా ర్జున రావుతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 60 వేల లీటర్ల సామర్థ్య ంతో నిర్మించనున్న తాగునీటి ట్యాంక్ ద్వారా గ్రామంలో 450 ఇళ్లకు రక్షిత మంచినీరు సరఫరా చేయనున్నామ న్నారు. మరో 350 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు రూ.25 లక్షలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరానని, ఆ నిధులు సమకూర్చే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఐదేళ్లుగా ఇదే జల్‌జీవన్ మిషన్ పనులు వైసీపీ ఎందుకు చేయలేక పోయిందో చెప్పాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రాగానే అంతటి గుంతలను కూడా పూడ్చిందని, రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కిలోమీటర్ల మేర గుంతలను పూడ్చామని తెలిపారు. భవిష్యత్తులో ఏనుగు పాలెం రహదారిని రెండు లైన్లుగా విస్తరిస్తామని చెప్పారు.

ఇంటి పేరు మార్పు

నేను, అర్చన గడ్డమీది (కొత్త పేరు), **భర్త: కోటేశ్వరరావు,** నివాసం: డోర్ నెం.8-246, వడ్లమూడి క్రాస్ రోడ్, వడ్లమూడి, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా-522213, ఎ.పి., ఇండియా, తెలియజేయునది ఏమనగా నేను నా పేరును **గడ్డనీది అర్చన** (పాత పేరు) నుండి **అర్చన గడ్డమీది** (కొత్త పేరు) అని మార్చుకొనుచున్నాను. ఇక మీదట అన్ని ఆచరణాత్మక అవసరాల కోసం **అర్చన గడ్డమీది** (కొత్త పేరు) ఉపయుక్తంగా వర్తించునని తెలియజేయడమైనది

మహిళలను కించపరిచే వైసీపీ మూల్యం చెల్లించుకోక తప్పదు : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి మహిళను తీవ్రంగా కించపరిచేలా మాట్లాడుతున్న వైసీపీ నేతలు, ఆ పార్టీ చానల్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరిం చారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు తమకు ఓటు వేయలేదని అక్కసు వైసిపి నేతల్లో స్పష్టంగా కనిపిస్తోందని, రాష్ట్రంలో వైసీపీ నేతలు మృగాల మాదిరిగా మారిపోయి ఇష్టానుసారం ప్రవర్తించటం వారి బరితెగింపుకు నిదర్శనం అని వారికి త్వరలోనే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదనీ హెచ్చరించారు. మహిళల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట అని, మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని మా ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్న కూడా వైసిపి నేతలు నోరు పారేసుకుంటున్నారని, మహిళలను కించపరిచేలా ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడు అమరావతి మహిళలను కొట్టించటం, తీవ్ర అసభ్య పదజాలంతో దూషించటం మర్చిపోకముందే, అధికా రం కోల్పోయిన కూడా మహిళలను ఇంత అసభ్య పదజాలంతో దూషిం చటం, ఇటువంటి వారిని పెట్టీ డిబెట్లు పెట్టిన సాక్షి యాజమాన్యం వై.యస్ భారతీ వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని, దూషించిన కృష్ణంరాజును మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి వెంటనే శిక్షించాలని ఎమ్మెల్యే మాధవి డిమాండ్ చేశారు.

వైసీపీకి మహిళలంటే గౌరవం లేదు : ఎమ్మెల్యే యరపతినేని

విశాలాంధ్ర-పిడుగు రాళ్ల: రాష్ట్ర రాజధాని అమరావతిని వేశ్య రాజధానిగా సంబో దించడం మహిళలను అగౌర పరచడమేనని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. వైసీపీ ఛానల్ పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడించిన మాటలపై ఆయన శనివారం ఓ ప్రకటనలో తప్పుపట్టారు. ఇది ఒక దుర్మార్గమైన చర్యగా పేర్కొన్న యరపతినేని ఒక మహిళ ఆధ్వర్యంలో నడుస్తున్న ఛానల్, పత్రిక సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మొన్నటి ఎన్నికల్లో మహిళల చేత చావు దెబ్బ తిన్నాకానీ వైసీపీకి ఇంకా సంస్కారం రాలేదన్నారు. ఎన్నికల ముందు అమరావతి మీద విషం చిమ్మి మహిళల పట్ల అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వైసీపీ వాళ్ళకి ఇంకా బుద్ధి రాలేదంటే రాష్ట్ర ప్రజానీకం వీళ్ళ పట్ల ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన వీళ్ళని ఇంట్లో మహిళలు కూడా అన్నం, నీళ్లు ఇవ్వకుండా చెప్పులతో కొట్టాల్సిన పరిస్థితి వచ్చింద న్నారు. ఇష్టారాజ్యంగా మేము రెచ్చగొడ తాం, మాట్లాడతామంటే ఊరుకునే పరిస్థితి లేదని మీ ప్రవర్తనలో మార్పు రాకపోతే ప్రజానీకం మరింత బుద్ధి చెపుతారన్నారు. వైసీపీ నాయకులు, ఛానల్, పత్రిక బుద్ధి తెచ్చుకోకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.

నిత్య యోగ ద్వారా ఆరోగ్య రక్షణ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : నిత్య యోగ సాధన ద్వారా ఆరోగ్య రక్షణతో పాటుగా మానసిక ప్రశాంతత లభిస్తుం దని, ప్రతిరోజు నిత్య యోగ సాధన చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బెల్లం కొండ ఆయుష్ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 46వ యోగ శిక్షణా కేంద్రం ముగింపు కార్యక్రమం ఆనంద మహోత్సవంకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. జూన్ 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరి ంచుకొని రాష్ట్రంలో యోగా మాసోత్సవాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి సచివాలయం ఉద్యోగి 50 మందిని యోగ అభ్యాషకులుగా మార్చేలా శిక్షణ పొందుతున్నట్లు వివరించారు. యోగ ప్రాధాన్యతపై మరిన్ని అవగాహన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. 2 కోట్ల మందిని యోగ అభ్యాసకులుగా మార్చే కార్యక్రమం కొనసాగు తూనే ఉందన్నారు. శ్రీ వెంకటేశ్వర యోగా సేవ కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న నూతన యోగ సాధకు లకు సైంటిఫిక్ యోగ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో నకరికల్లు యోగాచార్యులు బ్రహ్మయ్య, పిడుగురాళ్ల శాఖ యోగా చార్యులు అరవపల్లి పూర్ణ రమేష్, ఉప యోగాచార్యులు వీడేలా రమణారావు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్ నమాజ్ ప్రార్థనలు

విశాలాంధ్ర-మంగళగిరి : బక్రీద్ వేడుకలను ముస్లింలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బక్రీద్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. బక్రీద్ పండు గను పురస్కరించుకొని నగరంలోని ఈద్గా లో సామూహిక నమాజ్ ప్రార్థనలకు మెరు గైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ముస్లింలు మసీదుల వద్దకు చేరు కుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ముస్లిం మత పెద్దల ఆధ్వర్య ంలో నమాజ్ చేపట్టారు. పలువురు ముస్లిం సోదరులు పేదలకు, రక్త సంబంధీకులకు ఖుర్బానీ మాంసాన్ని పంచిపెట్టగా మరికొందరు ముస్లిం సోదరులు తమ బంధువులు, స్నేహితులతో కలిసి విందు భోజనాలు చేశారు.

నిరంతరాయంగా ఉచిత కంటి వైద్యశిబిరాల నిర్వహణ

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజక వర్గవ్యాప్తంగా ఆర్థికంగా వెనుక బడిన వర్గాల్లో చూపు సమస్యలతో బాధప డుతున్న వారికి ఉచిత కంటి వైద్యశిబిరాల నిర్వహణను దేవుడు తమకు ఇచ్చిన అవకా శంగా భావిస్తున్నామని, ఈ మంచి కార్యక్ర మాన్ని నిరంతరాయంగా కొనసాగి స్తామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ఎంతోమందికి తిరిగి కంటి చూపును ఇవ్వడం, చూపు మెరు గుపరచడం తమ ద్వారా జరగుతుండడం ఎంతో సంతృప్తిని ఇస్తోన్నవిషయం అన్నారు. వినుకొండ గంగినేని కల్యాణ మండపంలో శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కళ్ల జోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా నికి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. శంకర కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివా రణ సంస్థ సహకారంతో ఇటీవల కంటి శు క్లాల శస్త్రచికిత్స చేయించుకున్న వారికి జీవీ, మక్కెన మల్లికార్జునరావు కళ్లజోళ్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న తరుణంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ఫించన్లు ఇస్తామని హామీఇచ్చారు. గత వైసీపీ ప్రభు త్వంలో రానివారికి కూడా త్వరలో పింఛన్లు అందిస్తామన్నారు. కొత్త పింఛన్లతో పాటు ఇళ్లు లేనివారికి స్థలాలు, ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర - ఘంటసాల: అంతర్జాతీయ ముస్లిం జమాతు మండల కేంద్రమైన ఘంట సాల చిన్న మస్జిద్ ఆధ్వర్యంలో ముస్లింలు బక్రీద్ యొక్క పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. ముస్లింలందరూ మసీదుకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పర్వదినం ఉద్దేశాన్ని ముస్లిం మత గురువు మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఈ పండుగ హజ్రత్ ఇబ్రహీం, హజ్రత్ ఇస్మాయిల్ల త్యాగానికి ప్రతీకగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతీ ముస్లిం వారిరువురూ చూపిన మార్గంలో నడుస్తూ అల్లా యొక్క ప్రసన్నతను పొందేందుకు కృషి చేయాలని కోరారు. " జమాత్ యొక్క జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసింసాబ్, యువజన విభాగ కార్యదర్శి షేక్ జాఫర్, షేక్ కమురుద్దీన్, షేక్ మునాఫ్, ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

శివయ్య పార్థివ దేహానికి సీపీఐ నాయకులు నివాళి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక శారదా కాలనీ ఆటో స్టాండ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు శివయ్య అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి సిపిఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, గుంటూరు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కూరకుల రాంప్రసాద్, మంగా శ్రీనివాస రావులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లు సంతాపాన్ని తెలియజేసి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పరిహారం లేకుండానే రహదారి

విశాలాంధ్ర-రెంటచింతల : జాతీయ రహదారి 167 ఏడీ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతన్నలకు పరిహారం చెల్లించ కుండానే రహదారి పనులు శనివారం నుంచి ప్రారం భించారు. మాచర్ల-దాచేపల్లి జాతీయ రహదారి పనులలో భాగంగా పాలువాయి జంక్షన్‌లో సుమారు 850 మీటర్ల పొలా లకు పరిహారం ప్రభుత్వం చెల్లించలేదు. పలుసార్లు అన్న దాతలు జిల్లా అధికారు లను కలిసి వినతిపత్రాలు అంద జేశారు. ప్రభుత్వం ఎకరాకి రూ.38లక్షల వరకు చెల్లించేం దుకు సిద్ధంగా ఉందని తహసీల్దార్ మేరి కనకం వెల్లడించారు. అదనంగా కావాలంటే కోర్టు తీర్పు ప్రకారం ఎక్కువ సొమ్ము చెల్లించే అవకాశం ఉంది. అన్నదాతలు నిర్ణయం తీసుకోట లో జాప్యం వల్ల నిర్మాణ పనులు ఉన్నతాది, కారుల ఆదేశాల ప్రకారం చేపట్టినట్లు తెలిపారు. సొమ్ము చెల్లించ కుండా రోడ్డు నిర్మించటం అన్యాయమని బాధిత రైతులు వాపోతున్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

విశాలాంధ్ర-ఉయ్యూరు : బక్రీద్ పర్వదిన వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక పెద్ద మసీదు, చిన్న మసీదులో ప్రత్యేక ప్రార్థనలో వందలాది మంది భక్తులు పాల్గొని అల్లాను ప్రార్థించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అంజిమెన్ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరాలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటూ కనిపించారు. ప్రత్యేక వంటకాలతో ముస్లిం కుటుంబాలు ఘనంగా పండుగ వేడుకలు జరుపుకున్నాయి. పలువురు రాజకీయ ప్రముఖులు, పట్టణ ప్రముఖులు ముస్లింలకు శు భాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని పెదవగిరాల, ముదునూరు, సాయి పురం తదితర గ్రామాల్లో కూడా ఈద్ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

సీపీఐ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గురజాల: భారత కమ్యూనిస్టు పార్టీ గురజాల మండల నూతన కమిటీని శనివారం ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అధ్యక్షతన ఎన్నుకు న్నారు. మండల కార్యదర్శిగా శివాచారి, పట్టణ కార్యదర్శిగా అన్నపరెడ్డి పిచ్చయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల లోని అంబాపురం గ్రామానికి చెందిన పత్తిపాటి శ్రీనివాస రావు, పులిపాడు గ్రామానికి చెందిన తూము వెంకటేశ్వర్లు, గొట్టుముక్కల గ్రామానికి చెందిన సీతారామమ్మ మండల కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, పార్టీ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రాజధాని మహిళలపై సాక్షి డిబేట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎనలిస్ట్ వివిఆర్ కృష్ణంరాజు వ్యాఖ్యలను ఖండిస్తూ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని శనివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో రాజధాని రైతులు మహిళలు, టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవతల రాజధాని అమరావతిని రాజధాని గ్రామాలలో మహిళలను అవమానకర రీతిగా మాట్లాడిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ఉద్యమం కోసం మహిళలు సైతం నిద్రాహారాలు మాని పోరాటాలు చేసిన చరిత్ర కలిగిన వారిని సాక్షి ఛానల్ డిబేట్లో అమరావతి వేశ్యల రాజధాని అని మహిళలను అసభ్యకరమైన రీతిలో మాట్లాడుతూ కించపరిచిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. అమరావతి రాజ ధాని కోసం భూములు ఇచ్చిన మహిళలను కించపరిచే విధంగా అమరావతి రాజధానిని వేశ్యల అనడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి సాధన కోసం గత ప్రభుత్వ హయా ంలో మహిళలు లాఠీ దెబ్బలు తిన్నారని గుర్తు చేశారు. రాజధాని ప్రాంతంలో మహిళలకు వారికి జీవనోపాధి కల్పించడం కోసం ఉచితంగా కుట్టు మిషన్ల శిక్షణ ఇచ్చి, శిక్షణ అనంతరం ఉచితంగా వారికి కుట్టుమిషన్లను అందజేస్తూ మహిళల జీవనోపాధికి ఎంతగానో మంత్రి నారా లోకేష్ తోడ్పడుతుంటే, బ్లూ మీడియాలో మాత్రం మహిళలను కించపరిచే విధంగా ప్రచారాలు చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి ప్రసారం చేసిన వారిపై చర్యలు తీసుకో వాలని అలాగే రాజధాని మహిళలకు సాక్షి యాజమాన్యం బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో అమరావతి మహిళా జేఏసీ నాయకురాలు ఆకుల జయసత్య, దళిత జేఏసీ నాయకులు వేమూరి మైనర్ బాబు, రైతు నాయకులు తోట పార్థసారధి తోట సాంబయ్య, ఆవల రవికిరణ్, రుద్ర కోటేశ్వరరావు, ఈ పూరి పెద్దబ్బాయి, ఎర్రగుంట్ల భాగ్యరావు, శ్రీనివాస రావు రాజేశ్వరి ఎలమంచిలి పద్మజ, నీలం అంకారావు, తోటా శీను బాబు కట్ట పోగు కిషోర్ రుద్ర శ్రీనివాసరావు, బత్తుల నాగరాజు, తోట సాంబ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'బక్రీద్' వేడుకలు

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని అన్ని గ్రామాలలో ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రధారణలో ఈదా పెన్దకు ఊరేగింపుగా వెళ్లారు. పురాతన తుమ్మకోట ఈద్గా మైదానంలో వేలాది మంది సామూహిక ప్రార్ధనలో పాల్గొన్నారు. రెంటచింతల, మల్లవరం, మంచికల్లు, పశర్లపాడులలోనూ ఉత్సవాలు చేసుకున్నారు. వేడుకల సందర్భంగా మసీదులు, ఈద్గాలను విద్యుత్తు తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు.

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో బక్రీద్ పండుగను శనివారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మత సామరస్యానికి, త్యాగానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకున్నారు. వారు ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మండలంలో గోగులపాడు, రొంపిచర్ల, సంతగుడిపాడు, కర్లకుంట, విప్పర్ల, కొత్తపల్లి, ఎడ్వర్డ్ పేట, అన్నవరం, మునమాక, విప్పర్లపల్లి గ్రామాలలో గల ఈద్గాల వద్ద, మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముజాఫర్లు, ముస్లిం పెద్దలు ఈ పండుగ విశిష్టత గురించి వివరించారు. పేద ప్రజలకు, భిక్షగాళ్ళకు తమకు తోచిన విధంగా దాన ధర్మాలు చేశారు.

విశాలాంధ్ర-తాడికొండ: ముస్లింల పర్వదినం బక్రీద్ ను శనివారం ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలోని ఏడు మసీదు సెంటర్ల నుండి బయలుదేరిన ముస్లిం సోదరులు బస్టాండ్ సెంటర్‌లో కలుసుకున్నారు. ర్యాలీగా బయలుదేరిన ముస్లింలు అల్లాహు అక్బర్ అల్లా అంటూ దారి పొడవునా అల్లాను స్మరించుకున్నారు. అనంతరం ఈద్గా మైదానానికి చేరుకున్నారు . మత పెద్ద పేస్ మామ్ కురాన్ ను చదివి వినిపించారు. బక్రీద్ ప్రాధాన్యతను వివరించారు. కంతేరు, లామ్, పొన్నెకల్లు, రావెల, బేజాతపురం, పాములపాడు నిడుముక్కల, మోతడక గ్రామాలలో బక్రీద్ పర్వదినం జరిగింది. ఒకరినొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలింగనం చేసుకున్నారు.

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో బక్రీద్ పండుగను శనివారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మత సామరస్యానికి, త్యాగానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకున్నారు. వారు ఒకరికొక్కరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మండలంలో గోగులపాడు, రొంపిచర్ల, సంతగుడిపాడు, కర్లకుంట, విప్పర్ల, కొత్తపల్లి, ఎడ్వర్డ్ పేట,అన్నవరం, మునమాక, విప్పర్లపల్లి గ్రామాలలో గల ఈద్గాల వద్ద, మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముజాఫర్లు, ముస్లిం పెద్దలు ఈ పండుగ విశిష్టత గురించి వివరించారు. పేద ప్రజలకు, భిక్షగాళ్ళకు తమకు తోచిన విధంగా దానధర్మాలు చేశారు.

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: త్యాగం, ప్రేమ, కరుణ, మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ, బక్రీద్ పర్వదినాన్ని ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు ఆనందంగా జరుపుకొని, హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని చాటాలని ముస్లిం బోధకులు పిలుపు నిచ్చారు. చెరువులోని ఈద్గా వద్ద నమాజ్ మౌలానా అబ్దుల్ కరీం నిర్వహించగా టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ బాబావలి, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్ వలీ, టీడీపీ బాషా, ఫరీద్ మేస్త్రి, టిడిపి మస్తాన్ వలి, కార్ పైదా, షేక్ ముజీబ్ తాజుద్దీన్ సయ్యద్ ఇర్షాద్, షేక్ జమాల్, డాక్టర్ సర్దార్, రజాక్, షంషుద్దీన్, అబ్దుల్ గని, ఇమ్రాన్ తదితరులు పాల్గొని ఒకరినొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

విజయవంతంగా శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ 3వ స్టార్టప్ సమ్మిట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ: నోయిడాలోని శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ తన మూడవ స్టార్టప్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ డైనమిక్ ఈవెంట్ విఘాతకర సాంకేతికతను ప్రదర్శించేందుకు, ప్రభావవంతమైన భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు, భవిష్యత్తు ఆవిష్కరణలపై చర్చలకు ప్రేరణనివ్వడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఆరోగ్య సంరక్షణ, లాంగ్వేజ్ మోడల్‌లు, ఆడియో డీప్ ఫేక్ డిటెక్షన్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీలలో అత్యాధునిక పురోగతులపై దృష్టి సారించి, తాజా ఎడిషన్ ఏఐ-ఫస్ట్ స్టార్టప్‌లు, గ్లోబల్ టెక్ లీడర్లను ఒకచోట చేర్చింది. క్రాస్-ఫంక్షనల్ సహకారం ద్వారా నైతిక ఏఐ, డిజిటల్ ట్రస్ట్, తదుపరి తరం ఆవిష్కరణల యొక్క క్లిష్టమైన అవసరాన్ని సమ్మిట్ హైలైట్ చేసింది. బలమైన సాంకేతిక భాగస్వామ్యాలు, క్రాస్-ఇండస్ట్రీ సహకారం, ప్రతిభను వేగవంతం చేయడం ద్వారా భారతదేశ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి శామ్‌సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శనంగా పనిచేసింది.

డబ్ల్యూహెచ్ఓ పాలన, కార్యకలాపాల్లో గణనీయమైన సవరణల కోసం కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ కృషి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తప్పనిసరి సభ్యత్వ బకాయిలలో 20 శాతం పెంపు ఆమోదం తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థకు సంబంధించి పారదర్శకత, జవాబుదారీతనం, నిధుల కేటాయింపుతో ముఖ్యమైన సమస్యలను పేర్కొంటూ, సంస్థ ఈ ఆర్థిక ప్రోత్సాహానికి నిజంగా అర్హత కలిగి ఉందా అని ప్రశ్నించడంలో కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ విమర్శకులతో చేరింది. ఈ అంశంపై కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ ఫ్రెడ్ రోడర్ మాట్లాడుతూ, 'ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్రమైన పారదర్శకత సంస్కరణలకు కట్టుబడి, సీనియర్ పరిహార ప్యాకేజీలను తగ్గించి, రోగి సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చే ప్రోగ్రామ్ నిధులకు తనను తాను అంకితం చేసుకునే వరకు జాతీయ ప్రభుత్వాలు అంచనా వేసిన విరాళాలకు మరింత పెరుగుదలను తిరస్కరించాలి. జీ20 నాయకుడిగా, ప్రపంచ ఆరోగ్య దౌత్యంలో ప్రధాన పాత్ర పోషించే భారతదేశం, మరిన్ని పన్ను చెల్లింపుదారుల నిధులను చెల్లించే ముందు జవాబుదారీతనం కోరాలి. పొగాకు నియంత్రణను ఆధునీకరించడం, రైతు పరివర్తనలను ప్రారంభించడం, ప్రజారోగ్యం, ఆదాయం రెండింటికీ హాని కలిగించే అక్రమ వాణిజ్యాన్ని ఎదుర్కోవడానికి ట్రేసబిలిటీని అమలు చేయడం వంటి స్థానిక సవాళ్లకు ఫలితాల ఆధారిత మద్దతుపై భవిష్యత్తులో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిధులను వినియోగించేలా షరతు పెట్టాలి' అని అన్నారు.

నాణ్యత ప్రమాణాలపై హామీతో ఐటీసీ ఆశీర్వాద్ ఆటా నూతన టీవీ సి విడుదల

విశాలాంధ్ర-విజయవాడ : భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్‌గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ %డ% ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ %డ% అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్‌తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

స్వచ్ఛ చల్లపల్లిని సందర్శించిన ముక్త్యాల బృందం

విశాలాంధ్ర-చల్లపల్లి : స్వచ్ఛ చల్లపల్లిలో స్ఫూర్తివంతంగాసాగుతున్న స్వచ్ఛ ఉద్యమాన్ని పరిశీలించేందుకు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పెద్దల బృందం 35 మంది శనివారం చల్లపల్లి వచ్చారు. కేసీపీ సీఎస్ఆర్ మేనేజర్ రాఘవేంద్రరావు ద్వారా స్వచ్ఛ చల్లపల్లి ఖ్యాతిని తెలుసుకున్న బృందం మేనేజర్ తో కలిసి చల్లపల్లి సందర్శించారు. 3495వ రోజు స్వచ్ఛ సేవలో పాల్గొని కార్యకర్తలతో కలిసి శ్రమదానం చేశారు. పదేళ్ళ పూర్తిచేసుకున్న స్వచ్ఛ ఉద్యమ ప్రస్థానాన్ని స్వచ్ఛ చల్లపల్లి సారధులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముక్త్యాల సర్పంచ్ షేక్ ఉమర్, కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్లు, వార్డుసభ్యులు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్టు ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాళం శివన్నారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రాతూరి ఉదయశంకర శాస్త్రులు రూ.5వేలు చొప్పున విరాళాన్ని ట్రస్టీ డిఆర్కే ప్రసాద్కు అందచేశారు.

ఆకర్షణీయంగా నాట్యభంగిమలో

'యోగాంధ్ర- 25'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి పెదపూడి సెంటర్లో గల జిమ్ ప్రాంగణం లో శుక్రవారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో కూచిపూడి సింబాలిక్ గా నాట్య భంగిమలో వేసిన చిత్రం రూపొందించి నిర్వహించిన యోగ పలువురిని ఆకర్షించడంతోపాటుతన ప్రత్యేకతను చాటుకుంది. ఈనెల2నశ్రీసిద్దేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో నిర్వహించిన సమావేశంలో ఉయ్యూరు డివిజన్ ఆర్డీవో బిఎస్ హెలాషారోన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూచిపూడి సింబాలిక్ తో యోగా లో ఒక అంశం నిర్వహించాలని తీసుకున్ననిర్ణయమేఈ కార్యక్రమానికి తలమానికంగా నిలిచి పలువురి ప్రశంసలు పొందింది. దీనిని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించి వాట్సాప్ లో విడుదల చేయడంతో హల్ చల్ చేస్తోంది.

ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఏప్రిల్ 28వ తారీకు నుంచి 40 రోజులుగాజరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు శుక్రవారం(జూన్ 6వ తారీకు) తో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పి ఎం శ్రీ శ్రీమండవకనకయ్యజిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డఉమశ్రీ, కృష్ణా జెడ్పీ సభ్యులు డాక్టర్ వేమూరిపరిశుద్ధరాజుపాల్గొని పిల్లలకు పలు సూచనలు ఇచ్చారు.

వెంకటేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక పాటిమీద గల జగన్నాథపురంలో వేంచేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవ ములలో భాగముగా శనివారం యాగశాల ప్రవేశం, కుంభారాధన ద్వారతోరణపూజ, అగ్ని ప్రతిష్టా హెూమం, ధ్వజారోహణ గరుడ పటమును ధ్వజస్తంభమునకు ముక్కోటి దేవతల ఆవాహన కొరకు ఎగురవేయుట జరిగినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంతానం లేని దంపతులకు గరుడ ముద్ద ప్రసాదముగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగం శివరాంప్రసాద్ (చిట్టిబాబు), భక్తులు పాల్గొన్నారు.

మార్కెట్లోకి టాటా 'ఆల్ న్యూ ఆల్ట్రోజ్'

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : టాటా మోటార్స్ ప్రతిష్టాత్మక ఉత్పాదనలో ఒకటైన "ఆల్ న్యూ ఆల్ట్రోజ్ కారును విజయవాడ లో ఉన్న డీలర్ జాస్పర్ షోరూమ్లో జాస్పర్ డైరెక్టర్ ఆఫ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.వి.సత్యనారాయణరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. సురేష్ కుమార్, శనివారం మార్కెట్లోకి విడుదల చేశారు. ఈసందర్భంగా జాస్పర్ జి.ఎం. సయ్యద్ ఇబ్రహీం, "ఆల్ న్యూ ఆల్ట్రోజ్" కారును గురించి వివరిస్తూ జిఎస్ఎన్‌పి 5 స్టార్ స్టాండర్డు ఫీచర్స్ కలిగినదని, 6 ఎయిర్ బ్యాగ్స్, 90 డిగ్రీల వరకు జోర్స్ ఓపెనింగ్ సదుపాయాలతో, ఆల్ట్రా వ్యూ 10.25 హెచ్ఐ డిజిటల్ క్లస్టర్ విత్ మ్యాప్యూ నావిగేషన్, ఆటోహెడ్ ల్యాంప్స్, రైన్ సెన్సింగ్ వైపర్స్, 10.25 హెచ్ ఆర్మోన్ విత్ 8 స్పీకర్లు, ఈ సెగ్మెంట్లో ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, ఇన్ఫినిటీ ఎస్ఇడి కనెక్టడ్ టైల్ ల్యాంప్స్, ఎస్ఇడి డిఆర్ఎల్స్ హెడ్ ల్యాంప్స్, ఫాగ్ ల్యాంప్స్, వైర్లెస్ ఛార్జర్, వాయిస్ అసిస్టెడ్, ఎలక్ట్రికల్ సన్రూఫ్, 360 డిగ్రీ కెమెరా సదుపాయాలు కలిగి ఉన్న పవర్ఫుల్ బిఎస్-6 ఇంజన్ కలిగి మల్టీడ్రైవ్ మోడ్, కంట్రోల్ ఐఎస్ఎస్ మోడ్ మొదలైన ఫీచర్స్ కలిగి ఉందని తెలియజేశారు. ఈ సెగ్మెంట్లో ఇప్పటి వరకు లేని విధముగా "ఆల్ న్యూ ఆల్ట్రోజ్" కారును సరిక్రొత్త విశిష్టతలతో విడుదల చేశామని "ఆల్ న్యూ ఆల్ట్రోజ్" కారు వివిధ రంగులలో లభిస్తుందని తెలియజేశారు. ఎక్స్ షోరూమ్ ప్రారంభధర డీజిల్ కారు రూ. 8.99 లక్షలు, పెట్రోలు కారు రూ.6.89 లక్షలకు అందుబాటులో లభిస్తాయని, అడ్వాన్స్ టెక్నాలజీ ఆటోగేర్ పెట్రోల్ వెరియంట్లో కూడా కలదు. ఈ కార్యక్రమంలో కస్టమర్లు, వినియోగదారులు, ఫైనాన్షియర్స్, తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ - ముస్లిం మత గురువు మహమ్మద్ ఇస్మాయిల్

విశాలాంధ్ర - ఘంటసాల: అంతర్జాతీయ ముస్లిం జమాతు మండల కేంద్రమైన ఘంటసాల చిన్న మస్జిద్ ఆధ్వర్యంలో ముస్లింలు బక్రీద్ యొక్క పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. ముస్లిలందరూ మసీదుకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పర్వదినం ఉద్దేశాన్ని ముస్లిం మత గురువు మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఈ పండుగ హజ్రత్ ఇబ్రహీం, హజ్రత్ ఇస్మాయిల్ల త్యాగానికి ప్రతీకగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతీ ముస్లిం వారిరువురూ చూపిన మార్గంలో నడుస్తూ అల్లా యొక్క ప్రసన్నతను పొందేందుకు కృషి చేయాలని కోరారు. " జమాత్ యొక్క జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసింసాబ్, యువజన విభాగ కార్యదర్శి షేక్ జాఫర్, షేక్ కమురుద్దీన్, షేక్ మునాఫ్, ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.